RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 246  బుధవారం, జనవరి 21 2026 ,  పేజీలు - 8  వెల : 3/-




# మహిళా సంఘాలకు శుభవార్త

## - 2 పథకాలపై కీలక ప్రకటన చేసిన భట్టి విక్రమార్క

- భట్టి విక్రమార్క కీలక ప్రకటన
- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు
- త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ :** తెలంగాణలోని మహిళా సంఘాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. వారికి వడ్డీ లేని రుణాల పంపిణీ, అర్హులైన వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశాలపై చర్చించేందుకు భట్టి విక్రమార్క.. మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్?లతో కలిసి కలెక్టర్లు, బ్యాంకు అధికారు లు, మెప్మా సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు ఉద్దేశించిన ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల మంజూరు అమలులో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులకు ఈ రుణాలను సకాలంలో అందజేయాలని సూచించారు. అలాగే, అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను కూడా త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించి, వారికి కూడా ఈ పథకాలు అందేలా చూడాలని ఆయన సూచించారు. పంపిణీ కార్యక్రమాల్లో ఎలాంటి రద్దీ లేకుండా, క్రమబద్ధంగా జరిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఈ క్రమంలో అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను చేపడతామని తెలిపారు. అధికారుల సమన్వయంతో ఈ పంపిణీని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.భీంగల్ మున్సిపల్ పట్టణంలో 3,686 స్వయం సహాయక సంఘాల సభ్యులకు, 1,990 మంది తెల్ల రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల మహిళలకు కలిపి మొత్తం 5,676 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు ప్రకటించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకాల అమలులో పారదర్శకత, వేగం ఉండేలా చూస్తామని వారు భరోసా ఇచ్చారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా

## బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్



**న్యూ ఢిల్లీ :**బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నితిన్ నబీన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ ధ్రువపత్రాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం కమల దళపతిగా నబీన్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ సహా పలువురు కేంద్రమంత్రులు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ ఎంపీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.

# డైవర్షన్ కోసమే నోటీసులు


## సీఎం రేవంత్‌పై హరీశ్ ఫైర్



**హైదరాబాద్, జనవరి20:** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం బీఆరచవతీతీచస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు జారీ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాం శమైంది. రేపు అనగా.. మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహి ల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు.హరీష్ రావు ఇంటికి పోలీసుల రాక.. గచ్చిబౌలిలోని హరీష్ రావు నివాసానికి వెళ్లిన పోలీసులు.. ఆయన ఇంట్లో లేని సమయంలో కుటుంబ సభ్యులకు ఈ నోటీసులను అందజేశారు. ఒక ప్రైవేట్ వార్తా ఛానల్ ఎండీ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే ఈ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్ర ఏ మేరకు ఉందనే కోణంలో అధికారులు ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది. గతంలోనే హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించారంటూ ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు చేయగా.. అప్పట్లో హైకోర్టు ఆ కేసును కొట్టివేసింది. అయితే ఇప్పుడు సిట్ అధికారులు నేరుగా నోటీసులు ఇవ్వడం గమనార్హం.సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు.మరోవైపు.. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్?రావు విచారణపై సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు విచారణను ఎంత కాలం కొనసాగిస్తాయని.. ఈ కేసులో ఇంకా ఏయే అంశాలు మిగిలి ఉన్నాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఇప్పటికే నిందితుడు రెండు వారాల కస్టడీకి సహకరించారని గుర్తు చేస్తూ.. ఇంటరాగేషన్ ప్రక్రియను త్వరగా ముగించాలని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను అత్యున్నత న్యాయస్థానం మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది.సిట్ దర్యాప్తు వేగం.2024 జూన్ నెల నుంచి వి.సి. సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసును లోతుగా విచారిస్తోంది. అప్పటి ఇంటెలిజెన్స్ అధికారుల పాత్రతో పాటు.. రాజకీయ నాయకుల ప్రమేయంపై సిట్ అనేక ఆధారాలను సేకరించింది. ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను అరెస్టు చేసి విచారించగా.. ఇప్పుడు రాజకీయ ప్రముఖుల వైపు దర్యాప్తు మళ్లింది. హరీష్ రావు విచారణకు హాజరైతే.. ఈ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ నోటీసులు ఇస్తున్నారని బీఆరచవతీతీచస్ శ్రేణులు ఆరోపిస్తుండగా.. చట్టప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి

## పరీక్షల తుది షెడ్యూల్ విడుదల



**అమరావతి**ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌నే ఫైనల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుం చి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్ష జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు. పదవతరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా..

**మార్చి 16వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్.**
**మార్చి 18వ తేదీన సెకండ్ లాంగ్వేజ్.**
**మార్చి 20వ తేదీన ఇంగ్లీషు.**
**మార్చి 23వ గణితం.**
**మార్చి 25వ తేదీన ఫిజికల్ సైన్స్.**
**మార్చి 28వ తేదీన బయోలాజికల్ సైన్స్.**
**మార్చి31వ తేదీన సోషల్‌పరీక్ష నిర్వహిస్తారు.**

# హరీశ్‌రావును జైలుకు పంపాలని


## తహతహలాడుతున్నారు



**హైదరాబాద్, జనవరి20:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్?కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సెట్?లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి తహతహలాడు తున్నారని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నల వర్షం కురిపిం చారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.బొగ్గు కుంభకోణంలో కిషన్‌రెడ్డికి వాటాలు.బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్?రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే హరీశ్?రావును విచారణపేరుతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లొసుగులు బయటపెట్టిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాటాల పంచాయితీ వల్లే నైనీ బ్లాక్ టెండర్లను మల్లు భట్టి విక్రమార్క రద్దు చేశారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పెద్ద తప్పు అని కేటీఆర్ తెలిపారు. టెండర్లు వేస్తోన్న వారిపై సృజ?న్ రెడ్డి బెదిరింపులకు దిగుతు న్నారని విమర్శించారు. నైనీ ఒక్కటే రద్దు చేస్తే సరిపోదని.. సృజన్ రెడ్డి దక్కించుకున్న టెండర్లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రేవంత్ కేబినెట్?ను హరీశ్?రావు ఫుట్?బాల్ ఆడుకున్నారని సెటైర్లు వేశారు.

# బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం

## తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం



**న్యూ ఢిల్లీ :**బీజేపీలో సాధారణ కార్యకర్త సైతం పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరై ప్రధాని మాట్లా డారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్య యుతంగా ఉంటాయని చెప్పా రు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్తను అనిపించుకోవటమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగతంలో ఎల్‌కే అడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వ ంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు."బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి" అంటూ మోదీ పిలుపునిచ్చారు.తెలంగాణ, బంగాల్‌లో అధికారం మాదే!గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్ పార్టీది కుటుంబ మోడల్ అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు.

# సినిమా టికెట్ ధరల పెంపుపై


## హైకోర్టు సీరియస్



**హైదరాబాద్, జనవరి 20:** సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్?పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ నంబర్ చీశీ.1518 శీట 2026పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్?కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్-1955 ప్రకారమే ధరల నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక

## వ్యవస్థనే మారుస్తోంది




**దావోస్:** నాలెడ్జ్ ఎకానమీ మన దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తోందని. దీని ద్వారా సంపద సృష్టి జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని పేర్కొన్నారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగిం చుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందని ఆయన వెల్లడించారు. మంగళవారం.. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలతో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై చర్చించారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి, ఏపీ సానుకూలతలపై మాట్లాడారు.కొత్త విషయాలు తెలుసుకుంటా..దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. దావోస్?కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటానని.. కొత్త ఆలోచనలు పంచుకుంటానని వెల్లడించారు. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తానని వివరించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని ఏపీని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని చెప్పుకొచ్చారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్?లో ఉందని, దీంతో ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌లు అత్యుత్తమ గమ్య స్థానాలని చెప్పుకొచ్చారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారని తెలిపారు సీఎం.

# ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్ పై శిక్షణ

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు 'ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్' పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు వాస్తవ-ప్రపంచ సెన్సార్ ఇంటర్ ఫేసింగ్ ను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారు. స్మార్ట్ ఎనర్జీ మానిటరింగ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ గేట్ వే సొల్యూషన్స్ వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేయడంలో ఈ నైపుణ్యాలను ఉపయోగిస్తారు. అంతేగాక, జాతీయ విద్యా విధానం 2023కు అనుగుణంగా పాఠ్యాంశాలను మెరుగుపరచడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ఆవిష్కరణలపై నైపుణ్యం-



ఆధారిత విద్యకు ఈ శిక్షణ ఉపకరించనుంది. బెంగళూరులోని పైటెక్ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్ వేర్ డెవలపర్ హరీష్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు. పైటెక్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి. రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాటు

**- కలెక్టర్ రాహుల్ రాజ్**







**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మెదక్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్ పి మహేందర్,డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ మరియు రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు తార ఎన్సిసి విద్యార్థులు



TS2024SWIA0660043



TS2024SWIA0660002



TS2024SDIA0660050



TG2023SWA007895



TG2023SDA007956

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ రిపబ్లిక్ పరేడ్ కు ఎన్సిసి తరఫున తృతీయ సంవత్సర విద్యార్థి బి.చరణ్ రాజ్ ఎంపిక కావడం జరిగిందని, అదేవిధంగా నలుగురు ఎన్సిసి క్యాడేట్లు రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎంపికై అందులో పాల్గొంటున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.ఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ కు ఎన్సిసి క్యారెట్ బి.చరణ్ రాజ్ బీ.బీ.ఏ. తృతీయ ఎంపికై డిసెంబర్ 26వ తేదీ నుండి జనవరి 24వ తేదీ వరకు ప్రాక్టీస్ చేయడమే కాకుండా జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొంటున్నారని, తమ కళాశాల విద్యార్థిని జాతీయస్థాయి రిపబ్లిక్ డే పరేడ్కు ఎంపిక చేసినందుకు ఎన్సిసి బటాలియన్ కమాండర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. అదేవిధంగా హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు తార కళాశాలకు చెందిన నలుగురు ఎన్సిసి క్యాడెట్లు కే. వైశాలి, ఎన్.దశరథ్, వీ. రుక్మిణి, ఏ.రాజేశ్వరి ఎంపిక కావడమే కాకుండా రాష్ట్రస్థాయిలో జనవరి 26న జరిగే రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో పాల్గొంటున్నారని తెలిపినారు. ఈ సంవత్సరం ఎన్సీసీ ఆధ్వర్యంలో ఒక ఎన్సిసి క్యాడేట్ జాతీయస్థాయి రిపబ్లిక్ డే పరేడ్కు ,నలుగురు ఎన్సిసి క్యాడెట్లు రాష్ట్రస్థాయి రిపబ్లిక్ డే పరేడ్కు ప్రాతినిథ్యం వహించడం పట్ల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందము, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎన్సిసి కమాండెంట్ కు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపినారు. తమ ఎన్సిసి క్యాడెట్లు రాష్ట్ర జాతీయస్థాయిలలో ప్రత్యేక గుర్తింపు పొందడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

# చర్లపల్లి డివిజన్లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించినా బొంతు శ్రీదేవి





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జీహెచ్?ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చర్లపల్లి డివిజన్ లో నీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని పలు విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో ఆమె ముచ్చటించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో మందుల నిల్వలను తనిఖీ చేశారు. పేద ప్రజలకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి వసతి మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి హితవు పలికారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్?తో పాటు స్థానిక నాయకులు, ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్ జిల్లా ఎస్పీ ఆవిష్కరణ



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్?ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, కార్యదర్శి జె. నాగరాజు, సంగారెడ్డి టౌన్ అధ్యక్షుడు వి. పందరి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యవస్థలో నాలుగో తరగతి ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ప్రజాపాలనలో అత్యంత విలువైనవని ప్రశంసించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# చౌటకూర్ మండల రేషన్ డీలర్ల నూతన అధ్యక్షుడిగా ఉప్పరి దేవదాస్

**- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు నాయి కోటి రాజు**







**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ జనవరి 20**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల రేషన్ డీలర్ల నూతన అధ్యక్షుడిగా ఉప్పరి దేవదాస్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుభాష్ కార్యదర్శులు నారాయణరెడ్డి విట్టల్ రాములు శంకర్ పుష్పమ్మ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ నాయి కోటి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు నాయి కోటి రాజు మాట్లాడుతూ రాష్ట్ర రేషన్ డీలర్ల అభ్యున్నతి కోసం అనునిత్యం శ్రమిస్తానని త్వరలోనే మన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ను కలిసి డీలర్ల సమస్యలు తెలియజేస్తానని అన్నారు అనంతరం రేషన్ డీలర్ల నూతన అధ్యక్షుడు ఉపాధ్యక్షులు కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పుల్కల్ వట్పల్లి జోగిపేట్ మండల డీలర్లు పాల్గొన్నారు

# మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ సిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన సీలి కుమారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎం ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల విలువైన ఎలచవతీతీచసిని మంగళవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో కుమారి కుటుంబ సభ్యులకు అందచేశారు.

# డోలి కృష్ణవేణి ప్రధమ వర్ధంతి



**వస్తవతెలంగాణా ఆల్వాల్. 21/.** మల్కాజ్గిరి నియోజకవర్గ అల్వాల్ సర్కిల్ ఉద్యమకారుల ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమ నాయకురాలు డోలి కృష్ణవేణి మొదటి వర్ధంతి సభ అల్వాల్ లోనే ప్రొఫెసర్ జయశంకర్ దీక్షా శిబిరంలో నిర్వహించబడినది దీనికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు శాంతి శ్రీనివాసరెడ్డి సబితా కిషోర్ సిఎల్ యాదగిరి పటోళ్ల సురేందర్ రెడ్డి ఏడి దయాకర్ ఢిల్లీ పరమేష్ మంద శోభన్ బాబు మల్లేష్ సంతోష్ రాపర్తి చంద్రశేఖర్ గోపాల్ వెంకటేష్ యాదవ్ డోలి సుధీర్ డోలి సుకుమార్ పుట్నాల కృష్ణ పాల్గొనడం జరిగింది 190 డివిజన్ టిఆరచవతీతీచస్ సీనియర్ నాయకుడు ఎన్నో భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది

## చౌటకూర్ తహసీల్దారు కార్యాలయానికి తీరిన గదుల కొరతలి



**చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 20**సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల తహసీల్దారు కార్యాలయానికి గదుల కొరత తీరిందని ఎంపీపీ మాజీ అధ్యక్షుడు భూంరెడ్డి సు సుభాష్ రెడ్డి అన్నారు. కొత్తగా ఏర్పాటైన తహసీల్దారు కార్యాలయం పైన అదనంగా నిర్మించిన గదులను మంగళవారం సర్పంచ్ పార్కల రాంరెడ్డి, తహసీల్దార్ నామాల కిష్టయ్యతో కలిసి ప్రారంభించారు. గదులు లేకపోవడంతో కార్యాలయ విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, ఇక నుండి ఆ సమస్య లేకుండా పోయిం దన్నారు. అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరగా, అడిగిన వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. శాశ్వత తహసీల్దారు కార్యాలయ భవన నిర్మాణానికి స్థల అన్వేషణ కొనసాగుతుదని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించిన అనంతరం మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు సుభాష్ రెడ్డి తెలిపారు. చౌటకూరు పంచాయతీ లోని 10వ వార్డులో బోరు తవ్వకం పనులను ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో తవ్వించిన బోరుబావిలో సింగిల్ పేజ్ మోటారును అమర్చగా, స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ అనుదీప్, గిరావర్ ప్రమోద్ కుమార్, ఎంపీవో సువర్ణ, జీపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు నాలు ఎకోటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెండికోలు రాములు, రామాగౌడ్, వర్కల రమేశ్, ప్రభాకర్రెడ్డి, మొగులయ్య, మల్లికార్జున్ గౌడ్, మంగలి చెన్నయ్య. వార్డు సభ్యులు గోరేమియా, డప్పు అశోక్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

## కంటోన్మెంట్ ను మున్సిపాలిటీలో విలీనం చేయాలనీ శ్రీ గణేష్ రిలే నిరాహార దీక్ష



**వస్తవ తెలంగాణా కంటోన్మెంట్ 21/.**కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద రిలే నిరహార దీక్ష చేపట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారికి పిసిసి మాజీ అధ్యక్షులు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వి. హన్మంతరావు గారు దీక్షా స్థలికి వచ్చి సంఘీభావం తెలిపారు.తన దీక్షకు సంఘీభావం తెలిపిన వి .హన్మంతరావు గారికి ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్‌పై బీజేపీ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా కౌంటర్



**వస్తవ తెలంగాణా కంటోన్మెంట్ 21/**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన నిరసనలపై కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రాజకీయంగా నిలబెట్టింది బీజేపీనే, భవిష్యత్తులో కాపాడేది కూడా బీజేపీనే అని వ్యాఖ్యానిస్తూ, ప్రజలపై ప్రేమ మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని సూచించారు. కంటోన్మెంట్?లో నాలుగు––ఐదు రోజులకు ఒకసారి మాత్రమే వస్తున్న మంచినీటి సరఫరా, ఎలివేటెడ్ కారిడార్ వల్ల ఆస్తుల నష్టం భయం, నష్ట పరిహారంపై స్పష్టత లేకపోవడం, సుమారు రూ.100 కోట్ల టిపిటి బకాయిల విడుదల వంటి కీలక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులపై అవమానకర వ్యాఖ్యలు తగవని, మాటలతో కాదు పనులతో ప్రజలకు సేవ చేయాలంటూ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శానిటేషన్ పర్యవేక్షణ లో అదనపు మల్కాజిగిరి కమిషనర్ కృష్ణారెడ్డి

**- కీసర డిసిపీ వసంత**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ 01 పరిధిలోని పలు డివిజన్ల యందు శానిటేషన్ పనుల నిర్వహణ లో భాగంగా మల్కాజ్ గిరి జోన్ అదనపు కమీషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి కీసర డి సి పీ వసంత తో కలిసి పర్యటించారు. ఇట్టి కార్యక్రమంలో , ఎస్ డబ్ల్యూ ఎం డి ఇ సంతోష్ , ఏ ఇ అనిల్ , రాంకీ ఇంచార్జి అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**- భూ భారతి దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలి**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
మెదక్ జిల్లా కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయం ,ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూతు లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తాహాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. భూ రికార్డులు భద్రత పరచడం కోసం తహసిల్దార్ కు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ సేలబస్ ను అడిగి తెలుసుకున్నారు. డ్రాప్ అవుట్ లు ఉండొద్దని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యలో అత్యధిక ఫలితాలు సాధించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,కాలేజీ ఉపన్యాసకులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ లో పర్యటించిన మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ డివిజన్ లో మంగళవారం మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ సర్కిల్ అధికారులతో కలిసి పర్యటించారు. కిష్టాపూర్ లో నెలకొన్న పలు సమస్యలను స్థానిక నాయకులు కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ అధికారులను డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. కిష్టాపూర్ లో పర్యటించి సమస్యల పరిష్కారం కు కృషి చేస్తున్న డిప్యూటీ కమిషనర్ సుదాంశ్ కు స్థానిక నాయకులు, కాలనీవాసులు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డెం గారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సినియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, పూడూర్ సొసైటీ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, యాదగిరి, పరుశురాం, అర్చనా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ఉపాధ్యక్షులు బుచ్చి రాములు కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, హనుమంత రెడ్డి, రంజిత్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

**- జిల్లాలో.మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుంది**
**- రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం**
**- కార్మిక ,గనుల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి, వివేక్ వెంకటస్వామి**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగామెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసారు .ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి వివేక్



వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ లు ముఖ్య అతిధులు గా హాజరయ్యారుఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారుఈ కార్యక్రమం లో భాగం గా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 157 సంఘాలకు గాను.66,93, 541 వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుందనీ, రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం అన్నారు.నర్సాపూర్ మున్సిపాలిటీకి 66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం కల్పిస్తూ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలి అని కొనియాడారు.మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు.నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..మహిళలకు 20 లక్షలవరకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. ఇందిరమ్మ చీరలు ప్రతి ఒక మహిళకు అందించాలన్నారు.స్వయం సహాయక మహిళా భవనం కోసం,వివిధ కమ్యూనిటీ హాల్ కోసం, మైనార్టీ శ్మశానవాటిక నిర్మాణకి కోసం ,ఆడిటోరియం నిర్మాంకోసం, ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్థలం అప్పగిస్తే నిర్మాణాలు చేయొచ్చని తెలిపారు.శాసనసభ్యుల కోటలో ఇంకా రావాల్సిన 1400 ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని కేటాయించాలని విన్నవించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,ఆర్డీ ఓ మహిపాల్ రెడ్డి ,గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి , మెప్మ పీడి హనుమంత్ రెడ్డి ,పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు

## ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదు భద్రత నియమాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం మంగళవారం ఈ రోజు తేదీ 20.01.2026 నాడు సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో




ప్రోగ్రాం లో భాగంగా సదాశివపేట్ పట్టణం లోని ఎం జి బంకెట్ హాల్ లో రోడ్ సేఫ్టీ కోసం ఒక ప్రచార కార్యక్రమాన్ని సదాశివపేట పట్టణం పోలీసువారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పోలీసు ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ సదాశివపేట లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, మరియు పోలీసు సిబ్బంది తదితరులు సుమారు 100 మంది పాల్గొన్నారుఈ కార్యక్రమం సందర్భంగారహదారి భద్రతా నియమాలు మరియు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలను ఇన్స్పెక్టర్ వాహనదారులకు తెలుపుతూ తమ వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి. లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్, లేకుండా డ్రైవింగ్ చేయకూడదు, అతివేగంగా వాహనాలు నడపకూడదు, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు. మద్యం సేవించి డ్రైవ్ చేయకూడదు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకూడదు. రహదారి భద్రతానియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలనునివారించాలి అని ఈ కార్యక్రమంలోతెల్పినారు.

## మల్కాపూర్ లో శ్రీలంక బృందం పర్యటన



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని మంగళవారం శ్రీలంక దేశానికి చెందిన మేయర్ల బృందం ఎన్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో సందర్శించారు. గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనుల తీరుతనులను గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు



గౌడ్ వారికి వివరించడం జరిగింది. అంతకుముందు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, రాక్ గార్డెన్, డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు. అంగన్వాడీల పనితీరు, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల పనితీరుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్ అంచలంచెలుగా అభివృద్ధి చెంది మోడల్ విలేజ్ గా మారిన తీరుతనులపై శ్రీలంక ప్రజా ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయాన్ని శ్రీలంక ప్రజాప్రతినిధుల బృందం సందర్శించి అధికారుల పనితీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, ఎన్ ఐ ఆర్ డి ప్రతినిధి ఆశాలత, ఎంపీడీవో సతీష్, ఎంపీ ఓ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ పల్లెపాటి స్వామి, టీజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, సత్యం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు,మేకిన్ యువత, అంగన్వాడి టీచర్లు, స్వర్ణలత, లావణ్య, ఆశా వర్కర్ ఇందిరా, వివో ఏ సంతోష, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బైరి నవీన్ గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, హెల్త్ క్యాంప్.







**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్ర డివిజన్ బిఆర్ స్ పార్టీ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లరెడ్డిగూడలో మంగళవారం టీమ్ బీఎల్ఆర్ ఓ బీఎన్‌జీ యువసేన ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముదిగొండ కాశీనాథ్ సమన్వయంతో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో యువత, స్థానికులు పాల్గొని భారీ స్పందనతో కార్యక్రమం విజయవంతంగా 150 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదా నం చేశారు. నవ యువ నాయకుడు బిఅరచవతీతీచస్ నేత మానవతా భావాన్ని చాటుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఫ్రీ హెల్త్ క్యాంప్ తో ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడింది అని నిర్వాహకులు తెలిపారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో టీమ్ బీఎల్?ఆర్ ఓ బీఎన్?జీ యువసేన సభ్యులు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అబ్దుల్ గాఫుర్, స్నేహ, వెంకట్, రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాల్గొన్న రక్తదాతలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# శంభీపూర్ కృష్ణ సమక్షంలో మచ్చూరి క్రిష్ణ జన్మదిన వేడుకలు.





**దుండిగల్,వాస్తవ తెలంగాణ:** తెలంగాణ ఉద్యమ నేత యువ నాయకులు శంభీపూర్ కృష్ణ ఆఫీసులో జుఇ. కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి మరియు దీ=ా పార్టీ సీనియర్ నాయకులు మహేష్ దారా ఆధ్వర్యంలో మచ్చూరి క్రిష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో...మచ్చూరి చంద్రశేఖర్, భాస్కర్, రాజశేఖర్, శ్రీకర్, నందు, రాకేష్ పాల్గొన్నారు .

# బాగయత్ లో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకై రజితాపరమేశ్వర్ రెడ్డితో అధికారుల పర్యటన.. బారీగా నిధుల మంజూరు.

**- రూ.10 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్ ,మరియు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు**



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ భగాయతులో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇదే కాకుండా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి పనులకు మోక్షం లభించనుంది. హెచఎవతీతీచండిఏ లే అవుట్ లో వాటర్ వర్క్స్, జీహెంసీ, జేహెంసీ,ఏ అధికారులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పర్యటించారు. లే అవుట్ లోని వీధులలో విస్తృతంగా తిరిగారు. దీనికంతటికి ప్రధాన కారణం సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హెచఎవతీతీచండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ కలిసి లే అవుట్ లోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, రహదారుల మరమ్మతులు, తదితర అంశాలను గురించి వివరించడమే.దీంతో జేహెంసీ,ఏ, వాటర్ వర్క్స్, జీహెచవతీతీచంసీ అధికారులు సమన్వయంతో భగాయత్ లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ కాలనీ వాసుల సమక్షంలోనే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి సకాలంలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు గా అధికారులు తెలిపారు. ఈలోపు రహదారుల మరమ్మతు పనులను చేయించనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం డి ఎ డిఈ సత్యప్రసాద్,ఏఈ వెంకటేష్, జి హెచ్ ఎం సి డిఈ వెన్నెల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ ,ఎలక్ట్రిక్కల్ డిఈ అనిత,సానిటేషన్ ఏఈ పుష్పలత,మరియు ఉప్పల్ బాగాయత్ కాలనీ సభ్యులు శ్రీనివాస్ రావు ,సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి రాంచందర్ రెడ్డి,వంశీదర్ రెడ్డి ,సూర్య గోపాల్,శ్రీపతి రావు,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధనకవి సుధాకర్,పూజల ప్రభాకర్,సోమ్ జంగయ్య,సల్లా ప్రభాకర్ రెడ్డి,విప్లవ్ రెడ్డి,బండారి శ్రీనివాస్ గౌడ్,సచిత్,రవీందర్ రావు,చారి,విజయ్,చంద్రశేఖర్ రెడ్డి,సంగమేశ్వర్ రెడ్డి,రంగనాథ్,అంజి రెడ్డి,అర్షద్,మహేష్, మూర్తి ,వినయ్,దుర్గ ప్రసాద్,నవీన్,దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలకు గుమ్మడిదల మహిళకు ఆహ్వానం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలను కళ్లారా చూడాలని మనలో చాలామందికి ఉంటుంది. అక్కడికి వెళ్లాలన్నా అక్కడ జరిగే వేడుకలు ప్రత్యక్షంగా చూడాలన్న అందరికీ సాధ్యం కాదు.కానీ గుమ్మడిదలకు చెందిన ఓ మహిళ పారిశ్రామికవేత్తకు అరుదైన గౌరవం దక్కింది. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కాయిర్ బోర్డు, మహిళా కాయిర్ యోజన కింద ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్తలను వారి జీవిత భాగస్వాములతో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్?లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ వేడుకను వీక్షించడానికి తమకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని మహిళా పారిశ్రామికవేత్త చెన్నంశెట్టి మౌనిక ఉదయ్ కుమార్ తెలిపారు, తెలంగాణ ప్రాంతం నుంచి ఐదుగురు మహిళా పారిశ్రామికవేత్తలు ఎంపిక కాగా అందులో తాము ఒక్కరమని ఇలాంటి అవకాశం రావడం చాలా సంతోషమని తెలియజేశారు..

# పెండింగ్ చలాన్ల కోసం కీస్ తీసుకోవద్దు - బైక్ లాక్కోవద్దు : హైకోర్టు




**వాస్తవ తెలంగాణ న్యూస్/**పెండింగ్ చలాన్ల విషయంలో వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దని ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చలాన్లు చెల్లించాలని బైక్ కీస్ లాక్కోవడం, రోడ్డు మీదనే వాహనాన్ని ఆపేయడం లాంటి పనులు చేయొద్దని తెలిపింది. వాహనం ఆపినప్పుడు వాహనదారులు స్వచ్ఛందంగా చలాన్లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేసుకోవచ్చని న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాహనదారులు చలాన్ చెల్లించడానికి ఇష్టపడని పక్షంలో చట్టప్రకారం కోర్టు నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.బలవంతంగా చలాన్లు వసూలు చేస్తున్నారు : ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా వాహనాలపై ఉన్న ఈ చలాన్లు వసూలు చేస్తున్నారని హైకోర్టులో ఒక పిటిషన్? దాఖలైంది. దీనిపై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను రోడ్డు మీదనే ఇబ్బంది పెడుతున్నారని, బలవంతంగా చలాన్లు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ట్రాఫిక్? పోలీసులకు కోర్టు అలా చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.సీఎం వ్యాఖ్యల పట్ల నెటిజన్లు ఫైర్ : వాహనాల చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వైరల్? అయ్యాయి. రవాణా శాఖ నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అరైవ్? అలైవ్? రోడ్? సేఫ్టీ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ వాహనంపై చలాన్? పడిన వెంటనే బ్యాంక్? ఖాతా నుంచి డబ్బులు కట్? అయ్యేలా చేయాలి అని చెప్పడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ఒకరు చేసిన తప్పునకు మరొకరు బలవుతున్నారని, కొన్నిసార్లు ఒక్క ప్రమాదంలోనే పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు అజారుద్దీన్, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డిల పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో మరణించిన విషయాన్ని గుర్తుకుచేశారు. ఇప్పటికీ వారు ఆ బాధ నుంచి కోలుకోలేకపోతున్నారని చెప్పారు.పిల్లలకు పాఠశాల స్థాయిలోనే చెప్పాలి : రహదారి భద్రతపై పాఠశాల స్థాయిలో పిల్లలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని, ట్రాఫిక్? నియంత్రణకు గూగుల్?తో ఒప్పందం, కమాండ్? కంట్రోల్? వంటి వ్యవస్థలున్నాయని తెలిపారు. మిగిలిన శాఖలతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్? నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించారు. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించి క్రమశిక్షణ గల అధికారులకు బాధ్యతలు అప్పగించాలని పోలీసులకు సూచించారు.బ్యాంకు ఖాతాకు లింక్ చేయండి : ట్రాఫిక్? నిబంధనల ఉల్లంఘనలపై కఠిన వైఖరి అవలంబించాలని కొద్ది రోజుల క్రితం సీఎం రేవంత్?రెడ్డి తెలిపిన సంగతి తెలిసిందే. ట్రాఫిక్? చలానాలపై రాయితీ ఇవ్వొద్దని పోలీసులను యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్? చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోవాలని, ఆ వివరాలను వాహనానికి సింక్? చేయండంటూ రేవంత్? రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైరల్? అయ్యాయి. చలాన్? పడిన వెంటనే ఆటోమేటిక్?గా డబ్బులు ఖాతా నుంచి కట్? కావాలని చేసిన వ్యాఖ్యల పట్ల నెటిజన్లు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అరైవ్? అలైవ్? అనే ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా విస్తృతంగా అవగాహన కల్పించడంతో మరణాల సంఖ్య కొంతవరకు తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్? నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం అందించాలి

**- నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు**
**- ఎస్పీ .శ్రీనివాస రావు**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు**
.)నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ .శ్రీనివాస రావు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు తో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అత్యాచార, పోక్సో కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులో దోషులను న్యాయస్థానం ముందు హాజరు పరచాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్టులను త్వరగా పొంది కేసులను ఫైనల్ చేయాలని సూచించారు. నెంబర్ పెండింగ్ కేసుల్లో సంబంధిత మెజిస్ట్రేట్?లతో చర్చించి సీసీ నంబర్లు పొందాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశించారు.ఆన్?లైన్ బెట్టింగ్ యాప్స్, ఆన్?లైన్ మోసాలపై ప్రజల్లో ముఖ్యంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్?ను మరింత పెంచాలని, ప్రజల్లో భద్రతా భావం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ .సూచించారు. అలాగే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యం చేరే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలను రోడ్డు భద్రతపై చైతన్యవంతులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ .తెలిపారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ .ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు జానా రెడ్డి, రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జిల్లా ఎస్?ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కుషాయిగూడ బస్ స్టాప్ కూరగాయల మార్కెట్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసినా బొంతు శ్రీదేవి





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ బస్ స్టాప్ సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రజలకు వ్యాపారులకు ఇబ్బందులను గుర్తించిన జీహెచవతీతీచంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మార్కెట్ ప్రాంతంలో పూర్తిస్థాయి పైకప్పు (డోమ్) నిర్మాణం, రంగులు వేయడం,సివిల్ వర్క్, అలాగే మార్కెట్ వెనుక భాగంలో సీసీ రోడ్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనుల కోసం మొత్తం రూ. 55 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించబడినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ వాకాటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్,రమేష్ ఐత ,బెల్లం కృష్ణ, రాజా రెడ్డి,రవి నాయక్,మహేష్, సుధాకర్, రవీందర్,రాములు నాయక్,కరుణాకర్,కాంగ్రెస్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్,ప్రకాష్ రెడ్డి,చిందం బాలనరసింహా,హీరా లాల్ నాయక్, ముత్యాలు,వెంకట్ రెడ్డి,నజీర్, సత్తమ్మ,నవనీత, మున్నీ, నిర్మల,సంధ్య, గిరిజ, వర లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘాల రిజర్వేషన్లు - ఆశావహుల వ్యూహాలు




**వికారాబాద్ జిలా:** పురపాలక సంఘాల రిజర్వేషన్లు తేలడంతో ఆశావహుల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఇప్పటికే కొందరు వార్డుల బాట పట్టారు. ఏ వార్డు అయితే మేలని అంతర్మథనంలో పడ్డారు. ఓటర్లు తమకు అనువుగా ఉన్నారా లేదా అన్న వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియకు ముందు ఫలానా వార్డు రిజర్వేషన్? అనుకూలిస్తే తప్పకుండా పోటీ చేయాలని భావించారు. అవి కాస్తా మారిపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. తానొకటి తలస్తే దైవమొకటి తలచారని భావిస్తున్న వారు అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. కొన్నిచోట్ల పతుల స్థానం రాకపోయే సరికి సతులను నిలబెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.మొదలైన అభ్యర్థుల వేట : వికారాబాద్ జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్? మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లు ఖరారు కావడంతో ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల వేట మైదలైంది. గెలుపు గుర్రాలపై నాయకులు దృష్టి సారించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని అడుగు వేయాలని అనుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు పార్టీలో అభిప్రాయ సేకరణ ముఖ్యమని ఆలోచన చేస్తున్నారు. అందరి అభిప్రాయం మేరకు అభ్యర్థిని ఎంపిక చేసుకుంటే ప్రత్యర్థులను ఢీకొట్టవచ్చని వ్యూహం రచిస్తున్నారు. కొందరు నేతలు వార్డుల వారీగా సమావేశాల్లో తలమునకలయ్యారు. మొత్తం వంద వార్డుల్లో ఎస్సీలకు 13, ఎస్టీలకు 5, బీసీలకు 32, మహిళలకు 28, అన్? రిజర్వుడ్?కు 22 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 1,74,221 మంది ఓటర్లు ఉన్నారు.చేసిన అభివృద్ధి చెబుతూ పీఠాన్ని దక్కించుకునేందుకు : గత రెండు సంవత్సరాల కాల వ్యవధిలో తాము చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మున్సిపల్? ఎన్నికల్లో విజయం సాధించాలని అధికార కాంగ్రెస్? పార్టీ భావిస్తోంది. ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, సన్నబియ్యం వంటి పథకాలతో పాటు పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సిద్ధం అవుతోంది. పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. వికారాబాద్?లో ఎస్సీ మహిళ, పరిగిలో బీసీ మహిళ, తాండూరు బీసీ జనరల్, కొడంగల్‌లో జనరల్ కేటగిరికి రిజర్వ్‌చేశారు.ఇప్పటికే లోకసభ సెగ్మెంట్ల వారీగా మంత్రులను ఇంఛార్జ్‌లుగా పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నియమించారు. ఇంఛార్జ్ మంత్రి ఛైర్మన్‌గా లోక్‌సభ స్థానం పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్లుగా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్?సభకు పోటీ చేసిన నేతలు, సీనియర్ నాయకులతో స్క్రీనింగ్ కమిటీ వేస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికతో పాటు అభ్యర్థి గెలుపు వ్యూహరచనపైనా స్క్రీనింగ్? కమిటీలు కీలకంగా పని చేయనున్నట్లు తెలుస్తోంది.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచడంలేదని, స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదన్న అంశాలతో బీఆంఎస్ ముందుకు వెళ్లాలని వ్యూహరచన చేస్తోంది. రుణమాఫీ అందడం లేదని, రబీ వచ్చినా రైతు భరోసా ఊసే లేదని ప్రజలకు వివరించి, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.స్థానిక ఎన్నికలతో కమలం పార్టీకి ఊపిరి : బీజేపీ సైతం ఈ ఎన్నికల్లో విజయావకాశాలపై అంచనాలు వేస్తోంది. స్థానిక ఎన్నికల్లో అక్కడక్కడా కొందరు అభ్యర్థులు గెలవడంతో ఆ పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లు అయింది. పాగా వేయాలని క్షేత్రస్థాయిలో అడుగులు వేస్తోంది కమలం పార్టీ.

## మాజీ మావోయిస్టులకు ఆధార్ గుర్తింపు కోసం ఎస్ఐబీ కార్యాచరణ



**హైదరాబాద్:** అజ్ఞాతం వీడుతున్న మావోయిస్టులకు క్రమక్రమంగా ఓ చిరునామా ఏర్పడుతోంది. గుర్తింపు కార్డుల్లో కీలకమైన ఆధార్, డబ్బు దాచుకునేందుకు బ్యాంకు ఖాతాలు ఇప్పుడిప్పుడే అందుతున్నాయి. దండకారణ్యంలో తిండీతిప్పలు లేక నీరసించిన కొంతమందికి వైద్యచికిత్స లభిస్తోంది. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ నిఘా విభాగంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) ఈ వ్యవహారాలన్నింటినీ నిశితంగా పర్యవేక్షిస్తోంది.గతేడాది 576 మంది లొంగుబాటు : 1980లో పీపుల్స్‌వార్(ప్రస్తుత మావోయిస్టు పార్టీ) ఆవిర్భవించిన అనంతరం ఎన్నడూ లేని రీతిలో గతేడాది ఏకంగా 576 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట ఆత్మ సమర్పణ చేసుకున్నారు. వీరికి పునరావాస కార్యక్రమాల్లో భాగంగా ఎస్ఐబీ ప్రోత్సాహకాలను కూడా అందిస్తోంది. అయితే వీరెవరికీ సరైన చిరునామాతో పాటు గుర్తింపు లేకపోవడంతో వాటి కోసం ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి పనులు చేపడుతోంది.కేంద్ర కమిటీ సభ్యులకు రూ.25 లక్షలు : అందులో భాగంగా తొలుత వారి స్వగ్రామాల్లో తహసీల్దార్? కార్యాలయాల ద్వారా నివాస ధ్రువపత్రం జారీ చేసేటట్లు చూస్తోంది. దానితో ఆధార్? కార్డు కోసం దరఖాస్తు చేయిస్తోంది. అనంతరం పాన్? కార్డు, బ్యాంకు అకౌంట్?లను తెరిపిస్తోంది. అదే ఖాతాలో వారిపై ఉన్న రివార్డు సొమ్ము జమ చేయిస్తోంది. కేంద్ర కమిటీ సభ్యులకు రూ.25 లక్షల చొప్పున, రాష్ట్ర కమిటీ సభ్యులకు రూ.20 లక్షలు, డివిజనల్? కమిటీ కార్యదర్శులకు రూ.8 లక్షలు, డివిజన్? కమిటీ సభ్యులకు, ఏరియా కమిటీ కార్యదర్శులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేస్తోంది.కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెడికల్ టెస్టులు : కోరుకున్న వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కూడా పోలీస్? శాఖ ప్రయత్నిస్తోంది. అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు వైద్యచికిత్సలు అందేలా ఎస్?ఐబీ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. పలువురికి కార్పొరేట్? ఆసుపత్రుల్లో మెడికల్? టెస్టులు చేయించారు. ఓ రాష్ట్ర కమిటీ సభ్యుడికి కిడ్నీలు దెబ్బతినగా రూ.లక్ష వరకు ఖర్చు వెచ్చించి చికిత్స అందించారు. మరో సభ్యుడి ఊపిరితిత్తులకు రూ.50 వేలకు పైగా వ్యయంతో చికిత్సను అందించారు.ఈ మార్చి నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఆపరేషన్ కగార్?ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ప్రారంభించాక దేశంలో మావోయిస్టుల సంఖ్య వందల్లోకి పడిపోయింది. ఇప్పటికే వేలసంఖ్యలో మావోయిస్టులు తమకు అణుకువగా ఉన్న రాష్ట్రాల్లో లొంగిపోయారు. ఇప్పుడు మిగిలిన్న మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా దళాలు ముందుకు కదులుతున్నాయి. ఇప్పటికే చాలామంది కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, మిలిటరీ వింగ్ సభ్యులు అంతా లొంగిపోయారు. మరికొందరు అండర్? గ్రౌండ్?లోకి వెళ్లిపోయారు.కర్రెగుట్టపై తొలి భద్రతా క్యాంపు : ప్రస్తుతం భద్రతా దళాలు కర్రెగుట్టలపై ఏకంగా క్యాంప్ ఏర్పాటు చేసి మిగతా మావోయిస్టులను ఏరివేసేందుకు సిద్ధమయ్యాయి. వీలైనంత త్వరగా లొంగిపోవాలని లేదంటే ఎన్?కౌంటర్ తప్పదని హెచ్చరిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్?మడ్? తో పాటు తెలంగాణలోని ఈ గుట్టలను మావోయిస్టు అగ్రనేతలు, దళాలు స్థావరంగా చేసుకొని ఏళ్లుగా తమ తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏర్పాటు చేయనున్న క్యాంపు కీలకమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

## ఉప్పల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీనీ వీడుతున్న నేతలు, పరమేశ్వర్ రెడ్డి సమక్షం లోకాంగ్రెస్ లో చేరికలు





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో బీఆరచవతీతీచస్ కు భారీ షాక్ తగిలింది. రామంతాపూర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు,రామాంతపూర్ కు చెందిన తిరుమల నరసింగా రావు,(రాజు), కొట్రా రవి కుమార్.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్, పెద్దిరాజు సందీప్, భాస్కర్,సాగ శ్రీధర్, బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆ కిటి ఆగం రెడ్డి, జిల్లు బురాన్, బుల్లెట్ అశోక్, జంగయ్య, మదన్ గౌడ్, మరియు రామంతపూర్ నాయకులు పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ జాతర కల్లా సమస్యలు పరిష్కరించాలి అబ్బసని యాదగిరి యాదవ్

**- ఘట్కేసర్ సర్కిల్ లోని ఫ్లై ఓవర్ మరియు నీటి, సమస్యల పై డీసీపీ వాణి రెడ్డి కి వినతి పత్రం అందించినా అబ్బసని యాదగిరి యాదవ్..**





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు వేసి వాహనాలు రాకపోకలకు పునరుదించుటకై మరియు ఘట్కేసర్ లో నీటి సమస్యలు పరిష్కారానికి డిప్యూటీ కమిషన్ వాణి కి వినతి పత్రం ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అందించారు. ఈ సందర్భంగా అబ్బసాని యాదగిరి యాదవ్ మాట్లాడుతూ గతం తో పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం ఆనాటి అధికారలు కేటాయించిన నీళ్లు తక్కువ ఉన్నందున నేటి అవసరాలను ఆ నీరు ప్రస్తుతం ఉన్న ప్రజలకు సరిపోవడం లేదు, పట్టణ ప్రజలు పెరుగుదల దృష్టిలో పెట్టుకొని ప్రజలకు కావలిసిన త్రాగు నీటిని పంపాలి. ఘట్కేసర్ లో ఉన్న గాంధీ నగర్, బాలాజీ నగర్, ద్వారకానగర్, ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ, పటేల్ నగర్ సోనా కాలనీ వేమన నగర్ మేడపాటి నగర్ సుశాంత్ నగర్, కొండాపూర్ లోని సంఘమిత్ర కాలనీ దత్తాత్రేయ నగర్ పరమేశ్వర నగర్,ఎనచవతీతీచస్సి నగర్ కాలనీ ప్రశాంత్ నగర్ మరియు ఘట్కేసర్ పాత గ్రామంలోని బుగ్గ భాయి,బ్రూక్ బాండ్ కాలనీ, సాయి నగర్ టీచర్స్ కాలనీ, మారుతి నగర్, కేఎలచవతీతీచర్ నగర్, శివరెడ్డి గూడా, మైసమ్మ గుట్ట కాలనీ, సన్ షైన్ పార్క్ పేస్ -1 మరియు 2 ఉన్న నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి, అలాగే ఘట్కేసర్ రైల్వే వంతెన పూర్తికాక సంవత్సరాలు తరబడి ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం రైల్వే వంతెన ఫ్లైఓవర్ కి ఇరువైపులా గల అడ్డంకులు తొలగించి వాహన రాకపోకలకు సులభంగా వెళు ్ళటకు అవకాశం కల్పించాలి. కనీసం గట్టు మైసమ్మ జాతర నాటికైనా ఫ్లైఓవర్ ఇరువైపులా బి.టి రోడ్లు వేసి డిస్టిక్ బస్సులను పట్టణం నుండి పోయే విధంగా చర్యలు చేపట్టాలని, యన్నంపేట్ చౌరస్తా నుండి మాధవరెడ్డి బ్రిడ్జి వరకు 100 ఫిట్లా రోడ్డు వెడల్పు చేయడానికి సంబంధిత యజమానులకు టి డి ఆర్ ఇవ్వవలసిందిగా ఆనాటి కమిషనర్ ఆదేశించినప్పటికీ నేటి కూడా నోటీసులు ఇవ్వ కపోవడం శోచనీయం, త్వరగా రోడ్లు విస్తరణ నిమిత్తం 100 ఫీట్లకు సరిపడు భూమిని కేటాయించవలసిందిగా అనేక పర్యాయలు, హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులను కోరినప్పటికీ సంబంధిత కమిషనర్ స్పందించకపోవడం విచారకరం,. ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకొని రైల్వే వంతెన ఇరువైపులా బీటీ రోడ్డు చేయించి డిస్టిక్ బస్సులు వచ్చే విధంగా గ్రామ దేవత అయిన గట్టు మైసమ్మ జాతరను పట్టణ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, అర్ధం తరంగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయవలసిందిగా మాజీ సర్పంచ్ అబ్బసని యాదగిరి యాదవ్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి కి మనవిచేశారు. సుమారు 250 మంది తో జిహెచచవతీతీచంసి ఘట్కేసర్ సర్కిల్ 6 వ కార్యాలయంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, వివిధ కాలనీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, పాల్గొనడం జరిగింది.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/హైదరాబాద్?**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా కుషాయిగూడ పిఎస్ ఎసచవతీతీచపి కే. సతీష్ మరియు ఏఎసచవతీతీచ అశోక్ రెడ్డిలు డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ లో దాదాపు 100 మంది సీనియర్ సిటిజన్స్ తో కలిసి రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రామ్ ని ఏర్పాటు చేశారు. ఇందులో ఎస్సై కే. సతీష్ మాట్లాడుతూ వారికి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలను రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను వివరించి వారు వృద్ధాప్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తెలిపారు.





## బీఆర్ఎస్ గద్దెల జోలికొస్తే ఈడ్చి అవతల పడేస్తాం హెచ్చరించిన సునీతా లక్ష్మారెడ్డి






**నర్సాపూర్, జనవరి20 :** బీఆర్ఎస్ పార్టీ గద్దెల జోలికి వస్తే ఎవరినైనా ఈడ్చి అవతల పడేస్తామని కాంగ్రెస్‌ను ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆరచవతీతీచస్ జెండాలను కూల్చేస్తేనే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని అనడం మూర్ఖత్వమని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి ఈ రెండు సంవత్సరాలలో ఎన్టీఆర్ పేరు ఎందుకు తీయలేదని ఆమె ఘాటుగా ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి ఆంధ్రప్రదేశ్ లో కలపడానికే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. తెలంగాణలో టీడీపీ పార్టీని బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారా? అని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. బీఆరచవతీతీచస్ గద్దెలను కూల్చాలని ప్రసంగించడం దేనికి సంకేతం? బీఆరచవతీతీచస్‌ను పూర్తిగా లేకుండా చేసి తెలంగాణను ఆంధ్రాలో కలపాలని చూస్తున్నారా? అని ఆమె ప్రశ్నలు సంధించారు.సిట్ విచారణను ఖండిస్తున్నాంమాజీ మంత్రి హరీష్ రావుపై సిట్ విచారణను ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, తప్పిదాలను ఎత్తిచూపినా హరీష్ రావుపై, కేటీఆర్?పై ఏదో ఒక నెపంతో వారిపైన ఎంక్వైరీలు వేయడం, కమిషన్లు వేయడం, విచారణకు పిలిపించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన విషయంపై మాట్లాడగా.. ఆ చర్చను పక్కదారి పట్టించడానికే రేవంత్ సిట్ విచారణకు తెరలేపారని ఆమె విమర్శించారు.హైకోర్టు, సుప్రీం కోర్టు హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు కొట్టివేశాయని, అయినా కూడా 24 గంటల సమయం ఇవ్వకుండానే రాత్రికి రాత్రి సిట్ విచారణకు ఆహ్వానించడం కక్షసాధింపు చర్యేనని ఆమె ధ్వజమెత్తారు. కాంగ్రె ప్రభుత్వానికి కనీసం న్యాయ స్థానాలపైన కూడా గౌరవం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులపై భయపడేది లేదని, ప్రభుత్వ తప్పిదాలను ఏలెత్తి చూపిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సైనికులం మేం భయపడం: వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్ సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్టుల్లో జరిగిన స్కామ్?ను బయటపెట్టినందుకే హరీశ్?రావుకు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి, సీనియర్ నాయకులు వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెండేళ్ల నుంచి మంత్రులు అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆ కుంభకోణాలను ఎప్పటికప్పుడు బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన హరీశ్‌రావుపై కావాలనే నోటీసులు ఇచ్చారని తెలిపారు.



అసెంబ్లీ వేదికగా, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెడుతుంటే మాపై కేసులు పెడుతున్నారని అన్నారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ కార్ రేస్, విద్యుత్ కేసు పేరుతో విచారణకు పిలిచి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా ప్రభుత్వాన్ని నడిపిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. దండుపాళ్యం బ్యాచ్?కు నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ బ్యాచ్?లో మంత్రులు కూడా ఉన్నారని అన్నారు. సివిల్ సప్లయిలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది.. సమ్మక్క సారలమ్మ టెండర్ల విషయంలో మంత్రుల మధ్య కొట్లాట జరిగిందని తెలిపారు. పారిశ్రామిక భూములను రేవంత్ రెడ్డి తన బంధువులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట కుంభకోణం జరగబోతుందని అన్నారు. రూ.1600 కోట్ల విలువైన బొగ్గు గనుల కాంట్రాక్ట్ విషయంలోనే ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య గొడవ వచ్చిందని తెలిపారు. రోజుకొక కుంభకోణంతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ కుంభకోణాలపై కూడా సిట్ వేయాలని డిమాండ్ చేశారు. టీవీ సీరియల్?లా రోజుకో కేసు పేరుతో డ్రామా నడిపిస్తున్నారని అన్నారు. అవినీతిపై ప్రశ్నిస్తుంటే మాపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఎంత డైవర్షన్ పాలిటిక్స్ చేసినా రేవంత్ రెడ్డి అవినీతిని బయటపెడుతూనే ఉంటామన్నారు. ప్రజల కోసం జైలుకెళ్లిన వ్యక్తి హరీశ్‌రావు అని తెలిపారు. మేం కేసీఆర్ సైనికులం.. ఇలాంటి బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. హరీశ్?రావు వెంట యావత్ తెలంగాణ సమాజం ఉందన్నారు.

# బీఆర్‌స్ పార్టీకి కేసులు కొత్త కాదు: వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్:** బీఆర్‌స్ పార్టీకి కేసులు కొత్త కాదని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేటీఆర్, హరీశ్?రావు అనేక సార్లు జైలుకెళ్లారని తెలిపారు. ఎన్నిసార్లు కేసులు పెట్టినా సరే కాంగ్రెస్ వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటారని స్పష్టం చేశారు.
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. రెండేళుగా రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. సీరియల్ మాదిరిగా రోజుకో కేసు పేరుతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. హరీశ్?రావు బొగ్గు స్కాం బయటపెడితే.. రాత్రిలోపే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా మమ్మల్ని ఇబ్బంది పెట్టలేరని స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును ఎంత వేధిస్తే.. తెలంగాణ సమాజం అంత ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని హెచ్చరించారు. సింగరేణి బొగ్గు స్కాంపై విచారణ జరిపించాలని వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో డిమాండ్ చేస్తానని వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే రిపీట్ కాబోతుంది.. అందుకే మాపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

# మేడారంలో ముందస్తు మొక్కులు

- భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- రద్దీగా మారిన వనదేవతల గద్దెలు



**తాడ్వాయి(ములుగు):** ములు గు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలు సమ్మక్క- సారలమ్మలకు భక్తుల మొక్కులు జోరుగా కొనసాగుతున్నాయి. సోమ వారం కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాజాతరకు ముందుగానే మేడారం వస్తున్న భక్తులు తల్లుల గద్దెలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి యాట మొక్కులు చెల్లిం చారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నా నాలు ఆచరించి కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్నారు. శివసత్తు పూనకాలతో వనదేవతలకు జేజేలు పలుకుతూ గద్దెల వద్ద కు చేరుకున్నారు. తల్లులను తాకి ఒడిబియ్యం పోసి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, చీరలు, కొబ్బరికాయలు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. సోమవారం సుమారు లక్ష మందికి పైగా భక్తులు సోమవారం అమ్మవా ర్లను దర్శించుకున్నారని దేవాదాయ, పోలీసు శాఖల అధికారులు అంచానాలు వేశారు. ఎత్తు నాణాలు సమర్పణ. మేడారం వనదేవతలకు ఓ భక్తురాలు ఎత్తు నాణాలు సమర్పించి వినూత్నంగా మొక్కును సమర్పించుకున్నారు. సమ్మక్క-సారలమ్మలకు భక్తులు ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించ డం సహజం. మొదటిసారిగా ఖమ్మం పట్టణా నికి చెందిన భాగ్య అనే యువతి మొక్కులో భాగంగా ఎత్తు నాణాలు సుమారు రూ.లక్షా 50వేలు సమర్పించారు. ఆ మొత్తాన్ని అది. కారు లు భక్తులతో హుండీలలో వేయించారు. టీజీ క్వెస్ట్ పేరుతో అభివృద్ధి చేసిన ఏఐ ఎనేబుల్డ్ డ్రోన్ పోలీసింగ్ సిస్టమ్‌ను మేడా రం మహాజాతరలో మొదటిసారి వినియోగించనున్నారు. ఈ డ్రోన్లు జన సమూహం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పర్యవేక్ష ణలో కీలక పాత్ర పోషిస్తాయి. 'మేడారం 2.0'గా పిలుచుకునే ఈ వ్యవస్థలో నెక్స్ట్ జనరేషన్ ఏఐ ఎనలిటిక్స్, డ్రోన్ ఆధారిత సర్వైలెన్స్‌లను ఇంటి గ్రేట్ చేశారు. ఇవి జన సమూహంలో ఆకస్మిక రద్దీ, స్టాంపెడ్ ప్రమాదాలను, ట్రాఫిక్‌జామ్‌లను, మిస్సింగ్‌పర్సన్స్ వంటి సమస్యలను గుర్తించి అలర్ట్ చేస్తాయి. జంపన్నవాగులో రెస్క్యూ టీమ్. మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను దర్శిం చుకోవడానికి తరలివచ్చే భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో ప్రమాద స్థలాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెస్క్యూ సిబ్బందిని అధికారులు భద్రత కోసం నియమించారు. ఈ క్రమంలో వాగులో ట్యూబ్? పడవతో వారు విధులు నిర్వహించారు.

# ప్రతి రైతూ సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలి



**ఖమ్మం జిల్లా, 20:** నేలకొండపల్లిలో సిద్దార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు సీపీఐ (జూ×) జాతీయ కార్యదర్శి కె.నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో రసా యన ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడటం వల్ల నేల విషతుల్యమవుతోం దన్నారు. దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని చెప్పారు. ప్రతి రైతూ గతంలో మాదిరిగా సేంద్రియ సాగు వైపు దృష్టి సారించాలని చెప్పారు. దేశం?లో అత్యంత సారవంతమైన భూములు ఉన్నాయని నారాయణ అన్నారు. ఇక్కడ చదువుకున్న యువత ఇతర దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారని చెప్పారు. ఇక్కడ మనకు అన్నీ ఉన్నాయని, కానీ ఇంకా కరువులోనే బతుకుతున్నామని తెలిపారు. విత్తనాలు, ఎరువు కంపెనీలు బడా బాబులవే అని.. అవి కొనడం వల్ల కార్పొరేట్ కంపెనీలు లాభప డుతున్నాయని చెప్పారు. చిన్న జీయర్ స్వామి సమాజం బాగుండాలని ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఊపిరి ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై ఎంపీ లక్ష్మణ్ విమర్శలు

**న్యూఢిల్లీ, జనవరి 20:** ఫోన్ ట్యాపింగ్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ అయిందని తెలంగాణ మొత్తం కోడై కూస్తోందని ఎంపీ అన్నారు. మంగళవారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కవిత కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ అయ్యాయని.. ఈ విషయమై కవితే స్వయంగా చెప్పారన్నారు. ముందు.. కవిత మాటలకు బీఆర్?ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్?కు పాల్పడుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు విశ్వాసం లేదన్నారు ఎంపీ లక్ష్మణ్. వారి అంతర్గత కలహాలతో ఆయా నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. దర్యాప్తులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శిం చారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారన్నారు. ఫోన్



ట్యాపింగ్ వెనుక ఉన్న దోషులు, బాధ్యులు ఎవరో నిర్ధారిం చకుండా రెండేళ్లు పూర్తి చేశారంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్.. కలహాలతో ముక్కలైపో యిందని, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని లక్ష్మణ్ అన్నారు. కవిత ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోల్ బ్లాక్‌పై న్యాయపోరాటం కూడా చేసే అవకాశముందని చెప్పారు. బీఆరచవతీచస్ తిన్న మొత్తాన్ని కక్కిస్తామని రేవంత్ రెడ్డి అన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ పూర్తి దర్యాప్తు చేయాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ గద్దెలు కూల్చితే యుద్ధమే



**వరంగల్:** ఖమ్మంలో జరిగిన సీపీఐ బహిరంగ సభలో సీఎం రేవంత్?రెడ బీఆర్ఎస్ గద్దెలను కూల్చివేయాలని చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ దిమ్మలను ముట్టుకుంటే రేవంత్‌రెడ్డి సంగతి తేలుస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరిం చారు. సోమవారం వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్?సింగ్?ను కలిసి బీఆర్ఎస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్?రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. 60 ఏళ్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో ప్రజలు గులాబీ జెండాతో ఉద్యమాలు చేస్తుంటే సమైక్య ఆంధ్ర పార్టీలో ఉన్న రేవంత్‌రెడ్డి తుపాకులతో బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలను ముట్టుకుంటే మానుకోట రాళ్లతో కాంగ్రెస్ నాయ కులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... ఎవరి జెండాలు ఎవరి ఎజెండాలు వారికే ఉంటాయని ఒక పార్టీ జెండా కూల్చివేస్తే ఏం జరుగుతుందో తెలియని అజ్ఞాని రేవంత్?రెడ్డి అని దుయ్యబట్టారు. వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, పులి రజినీకాంత్, కె. సదాంత్ తక్కళ్లపెల్లి వినీల్‌రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రూ.4 వేల కోట్ల భూమి మాదే తెలంగాణకు ఏ హక్కు లేదు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న దాదాపు రూ. 4వేల కోట్లకు పైగా విలువైన 42.03 ఎకరాల భూమిపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ భూమి కర్నూలు జిల్లాలోని బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్‌కు చెందినదని.. దీనిపై తెలంగాణాకు ఎలాంటి హక్కు లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టుకు నివేదించింది. బాలసాయిబాబా ట్రస్ట్ ఏపీ దేవాదాయ శాఖ కింద రిజిస్టర్ అయిందని.. ఆ సంస్థకు చెందిన భూముల నిర్వహణ ఏపీ పరిధిలోనే ఉంటుందని పేర్కొంది. కర్నూలులోని బాలసాయిబాబా ట్రస్ట్‌కు చెందిన 42.03 ఎకరాలను.. భూపతి ఎస్టేట్స్ అనే సంస్థకు అప్పగించడాన్ని సవాలు చేస్తూ.. 2024లో తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తితో పాటు మరి కొంతమంది తెలంగాణ హైకోర్టులో 20పైగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై 2025 డిసెంబర్ 16న విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎమ్ మొహియుద్దీన్?ల ధర్మాసనం.. ఈ విషయంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను ఆదేశించింది. దీంతో సోమవారం (జనవరి 19) ఏపీ కౌంటర్ దాఖలు చేసింది. ఆ అధికారం తెలంగాణకు లేదు..2005లో అప్పటి ఏపీ ప్రభుత్వం అర్బన్



ల్యాండ్ సీలింగ్ చట్టం కింద.. ఈ భూమిని బాలసాయిబాబా ట్రస్ట్‌కు అప్పగించిందని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. 2018లో బాలసాయిబాబా చనిపోయిన తర్వాత.. ఆ భూమి ఏపీ దేవాదాయ శాఖ పరిధి కిందకు వచ్చిందని కౌంటర్ అఫిడవిట్?లో పేర్కొంది. అప్పటి నుంచి ఏపీ ఆ భూమిని నిర్వహిస్తోందని చెప్పింది. అయితే తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆ భూములను ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ తెలంగాణ ప్రభుత్వం అప్పగించిందని ఏపీ ఆరోపించింది. 2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల్లో ట్రస్ట్ పేరుకు బదులు భూపతి ఎస్టేట్స్ అని చేర్చిందని హైకోర్టుకు ఏపీ ప్రభుత్వం చెప్పింది. అలా చేర్చే అధికారం తెలంగాణ ప్రభుత్వానికి లేదని వాదించింది. ట్రస్ట్ తెలంగాణ దేవాదాయ చట్టం కింద రిజిస్టర్ కాలేదని, ఏపీలో రిజిస్టర్ అయిందని.. అందుకే ఆ ట్రస్ట్ భూముల నిర్వహణ ఏపీ పరిధిలోకే వస్తుందని కౌంటర్లో పేర్కొంది. కాగా, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదు. కౌంటర్ ఫైల్ చేయకపోతే ఒక్కో పిటిషన్?కు రూ. 5 వేల చొప్పున తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీకి జరిమానా చెల్లించాలని చెప్పి కోర్టు ఆఖరు అవకాశం ఇచ్చినా.. ప్రభుత్వం దాఖలు చేయలేదు. ఏపీ మాత్రం, ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ట్రస్ట్ భూమిని.. ప్రైవేటు వ్యక్తులకు ట్రాన్స్‌ఫర్ చేసే హక్కు తెలంగాణకు లేదని వాదించింది. తెలంగాణ ఇచ్చిన ఆదేశాల్లో కూడా ఇదే విషయం స్పష్టంగా ఉందని పేర్కొంది. హైకోర్టు అనుమతి లేకుండా దేవదాయశాఖ పరిధిలో ఉన్న భూములను క్రమబద్ధీకరించరాదని పేర్కొంది.

# గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



**యాదగిరిగుట్ట, జనవరి 20 :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్య వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పిస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి ఆయన శ్రీకారం చుట్టారు. సైదాపూర్ గ్రామంలో రెండు అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు, అలాగే నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా ప్రధాన ఆధారమన్నారు. నూతన సబ్ స్టేషన్ ప్రారంభంతో రైతులకు నిరంతర విద్యుత్ అందుబాటులోకి రానుందని, వ్యవసాయ మోటార్లకు లో వోల్టేజీ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అలాగే గృహాలు, చిన్న పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కానున్న?ట్లు వెల్ల?డించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం దృష్ట్యా విద్యుత్ రంగంలో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సబ్ స్టేషన్లు, లైన్ల బలోపేతం చేపడుతున్న?ట్లు మంత్రి తెలిపారు.

# ఆధారాలు బయటపెట్టండి కేటీఆర్‌కు బల్మూరి వెంకట్ సవాల్

**హైదరాబాద్, జనవరి 20:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ. తెలంగాణ కోసం హరీశ్ రావు అవయవాలు దానం చేసినట్లు. బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా లేదా. నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్



సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడుపుఠానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని..ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసి ందని. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు ఎవరైనా కోవర్ట్?లు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.



# బాక్సాఫీస్ వద్ద పక్కా ప్లానింగ్‌తో వచ్చేస్తున్న స్టార్ హీరో

ఒకవైపు పక్కా మాస్ అవతారంలో గొడ్డలి పట్టుకుని కనిపిస్తూనే, మరోవైపు క్యూట్ ఫ్యామిలీ డ్రామాలో తండ్రి పాత్రతో కన్నీళ్లు పెట్టిస్తారు. కోవిడ్ తర్వాత ఇండస్ట్రీలో ఒక డిఫరెంట్ వేవ్?ను క్రియేట్ చేస్తూ, సక్సెస్ ఫుల్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రిలీజ్ చేస్తున్న ఆ నటుడు ఇప్పుడు తన కెరీర్?లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమాతో బాక్సాఫీస్‌పై దండయాత్రకు సిద్ధమయ్యారు. ఆయన నటనలో ఎంత న్యాచురాలిటీ ఉంటుందో, ఆయన ప్లానింగ్‌లో అంత క్లారిటీ ఉంటుంది.కోవిడ్ తర్వాత.ఇంతకీ ఆ స్టార్ ఎవరో తెలుసా.. నేచురల్? స్టార్? నాని. కోవిడ్ సంక్షోభం తర్వాత టాలీవుడ్ అగ్ర హీరోలు వేగం తగ్గించినా, నాని మాత్రం గేర్ మార్చారు. 2021 డిసెంబర్ 24న 'శ్యామ్ సింగరాయ్' గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న నాని, అప్పటి నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు. కేవలం 168 రోజుల వ్యవధిలోనే 2022 జూన్ 10న 'అంటే సుందరానికీ..' అంటూ ఒక డిఫరెంట్ కామెడీ ఎంటర్టైనర్?తో వచ్చారు. ఫలితం ఏదైనా సరే, ప్రేక్షకులకు బోర్ కొట్టకుండా వెరైటీ సబ్జెక్టులను ఎంచుకోవడంలో నాని రూటే సెపరేటు.మాస్ అండ్ క్లాస్2023లో నాని తన నట విశ్వరూపాన్ని చూపించారు. మార్చి 30న 'దసరా' తో మునుపెన్నడూ లేని మాస్ లుక్?లో కనిపించి 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించారు. ఆ తర్వాత సరిగ్గా 252 రోజుల గ్యాప్?తో డిసెంబర్ 7న 'హాయ్ నాన్న' అంటూ ఒక ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాతో వచ్చి క్లాస్ ఆడియన్స్?ను మెప్పించారు. ఇలా మాస్, క్లాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకుంటూ తన మార్కెట్?ను విస్తరించుకుంటున్నారు.అర్జున్ సర్కార్ ఐపీఎస్‌గా.గతేడాది మే 1న విడుదలైన 'ఎ×ు 3' నాని కెరీర్?లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇందులో అర్జున్ సర్కార్ ఐపీఎస్ పాత్రలో నాని పవర్ ఫుల్ యాక్టింగ్?కు బాక్సాఫీస్ షేక్ అయింది. నాని కెరీర్?లోనే ఇది వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ గ్రాసర్?గా నిలిచింది. కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా 'ఎ×ు 2', 'కోర్టు' వంటి సినిమాలతో కొత్త టాలెంట్?ను ఎంకరేజ్ చేస్తూ నాని సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతున్నారు.ది ప్యారడైజ్ -- కంప్లీట్ మేకోవర్.ప్రస్తుతం అందరి కళ్లు నాని తన ఫేవరెట్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పైనే ఉన్నాయి. నాని కెరీర్?లోనే అత్యంత ఖరీదైన చిత్రంగా ఇది రూపుదిద్దుకుంటోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సి ఉన్నా, షూటింగ్ ఆలస్యం వల్ల సమ్మర్ బరిలో నిలిచే అవకాశం ఉంది. ఈ సినిమా కోసం నాని తన లుక్ ను కంప్లీట్ గా మార్చేసి సరికొత్త అవతారంలో కనిపించబోతున్నారు.దసరా తర్వాత ఈ కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఒక సినిమా విడుదలైన ఏడాదిలోపే మరో సినిమాతో సిద్ధంగా ఉండటం అంటే అది మామూలు విషయం కాదు. నాని పక్కా ప్రణాళిక, కష్టపడే తత్వమే ఆయన్ని టాలీవుడ్?లో ప్రత్యేకంగా నిలబెట్టాయి. మరి 'ది ప్యారడైజ్' తో నాని ఇంకెన్ని రికార్డులను తిరగరాస్తారో చూడాలి.

# వారసత్వం భారం కాదు గొప్ప అవకాశం



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆ స్టార్ హీరో ఇప్పుడు తన మనసులోని అసలు మాటను బయటపెట్టారు. వారసత్వం గురించి చాలామంది హీరోలు 'ఒత్తిడి' అని చెబుతుంటే, ఈయన మాత్రం చాలా స్పష్టంగా అది తనకున్న ఒక 'అందమైన అడ్వాంటేజ్' అని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఆస్కార్ స్థాయికి ఎదిగినా తనను తాను అంత సీరియస్?గా తీసుకోనని చెబుతూ తన రోజువారీ దినచర్య గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కెరీర్, వ్యక్తిత్వం గురించి వెల్లడించిన ఆ విశేషాలేంటో తెలుసుకుందాం.

వారసత్వంపై క్లారిటీ.ఇటీవల ఒక ప్రముఖ షోలో పాల్గొన్న రామ్ చరణ్, మెగాస్టార్ చిరంజీవి తనయుడిగా పుట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఓపెన్ గా మాట్లాడారు. "సినిమా కుటుంబం నుండి రావడం అనేది ఒక అద్భుతమైన అవకాశం. ఇంట్లో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులు ఉన్నప్పుడు మనకు విషయాలు త్వరగా అర్థమవుతాయి. యాక్టింగ్ స్కూల్‌కు వెళ్లి కొత్తగా నేర్చుకునే వారికంటే, ఇలాంటి వాతావరణంలో పెరిగిన వారికి అభ్యాసం అనేది చాలా వేగంగా జరుగుతుంది" అన్నారు చరణ్. తనపై ఎప్పుడూ ఆ వారసత్వం భారం కాలేదని, దాన్ని కేవలం ఒక అవకాశంగానే చూశానని ఆయన స్పష్టం చేశారు.వారసత్వం వల్ల ఎంట్రీ సులభం కావచ్చు కానీ, ప్రేక్షకులు ఆమోదించడం అనేది అతిపెద్ద సవాలు అని రామ్ చరణ్ అభిప్రాయపడ్డారు. "నాకు ఆరంభంలో పెద్దగా కష్టం అనిపించలేదు కానీ, నన్ను ఒక నటుడిగా అంగీకరించడం ప్రేక్షకులకు కష్టమై ఉండవచ్చు. ఎందుకంటే వారి అంచనాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కానీ కాలక్రమేణా మనం చేసే పని ద్వారా వారి అభిప్రాయాలు మారుతాయని నేను నమ్ముతాను" అని ఆయన నిజాయితీగా చెప్పుకొచ్చారు.సక్సెస్ మంత్ర.'ఆరచవతీతీచరచవతీతీచర్' వంటి భారీ విజయం తర్వాత కూడా చరణ్ అంత ప్రశాంతంగా ఉండటానికి కారణం ఆయన పాటిస్తునవాతావరణంలో పెరిగిన వారికి అభ్యాసం అనేది చాలా వేగంగా ఒక క్రమశిక్షణే. "నేను నన్ను అంత సీరియస్?గా తీసుకోను. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నా పని మీద దృష్టి పెడతాను. అది పూర్తికాగానే నేను చేసే పనిని పూర్తిగా మర్చిపోతాను. సక్సెస్ గురించి అతిగా ఆలోచించను" అని చరణ్ తన సింపుల్ లైఫ్ స్టైల్ గురించి వివరించారు. ఈ అలవాటే తనను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుందని ఆయన తెలిపారు.రామ్ చరణ్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'పెద్ది' షూటింగ్?లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను మార్చి 27, 2026న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గ్లోబల్ స్టార్ ఇమేజ్ వచ్చిన తర్వాత చరణ్ నుండి రాబోతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండ˘టం, వారసత్వాన్ని గౌరవిస్తూనే తనకంటూ ఒక సొంత ముద్ర వేసుకో వడం రామ్ చరణ్ ప్రత్యేకత. తనను తాను ఒక సాధారణ వ్యక్తిగా భావి స్తూ కెరీర్?లో ముందుకు సాగుతున్న తీరు నిజంగా అభినందనీయం.

# ఆమె ఫోన్ నెంబర్ కోసం పెద్ద సాహసమే చేశా




చేసింది తక్కువ సినిమాలే అయినా ఊహించని క్రేజ్ తెచ్చుకున్నాడు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ గా మారిపోయాడు సందీప్ రెడ్డి వంగ.. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నాడు సందీప్. అర్జున్ రెడ్డి సినిమా భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే.. ఈ సినిమాతో విజయ్ దేవరకొండ క్రేజ్ కూడా పెరిగిపోయింది. అలాగే ఇదే సినిమాను హిందీలో కబీర్ సింగ్ టైటిల్ తో తీసి మరో భారీ విజయాన్ని అందుకున్నాడు.. ఇక యానిమల్ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, హిందీ భాషల్లో విడుదలైన యానిమల్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ప్రభాస్ తో స్పిరిట్ సినిమా చేస్తున్నాడు ఈ స్టార్ డైరెక్టర్. ఇటీవలేస్పిరిట్ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు.దర్శకుడు సందీప్ రెడ్డి వంగా గతంలో ఓ ఇంటర్వ్యూలో సీనియర్ నటి కాంచనను తన సినిమాలో తీసుకోవడం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చాలా మందికి ఆమె ఎక్కడ ఉన్నారో కూడా తెలియదని, ఆర్థికంగా ఆమె పరిస్థితి సరిగా లేదని వార్తలు వచ్చాయి.. కానీ ఆమె ట్రస్టుకు కోట్లు విరాళంగా ఇచ్చారని వంగా స్పష్టం చేశారు. తన పాత్రకు విద్యావంతురాలైన, మనవాడి భావాలను అర్థం చేసుకునే, నిష్కలంకమైన ఇంగ్లీష్ మాట్లాడే నానమ్మ అవసరమని ఆయన తెలిపారు. కాంచన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి 1960లలో పట్టభద్రురాలైందనే ఒక నేపథ్య కథను కూడా తాను రాసుకున్నానని పేర్కొన్నారు.కాంచనను సినిమాకు తీసుకురావడం ఓ పెద్ద సాహసమేనని వంగా అన్నారు. కృష్ణంరాజుగారి పుట్టినరోజు వేడుకలో తన స్నేహితుడి స్నేహితుడి ద్వారా ఆమె నంబర్ సంపాదించే ప్రయత్నం చేశానని, అలాగే ఒక మేకప్ మ్యాన్ ద్వారా కూడా ప్రయత్నించానని, కానీ ఎక్కడా సమాచారం దొరకలేదని అన్నారు సందీప్. చివరకు ఆమె నంబర్ దొరక్కగా, ఆమెతో మాట్లాడినప్పుడు ఆమె మొదట సంకోచించారని అన్నారు సందీప్. చేద్దాం, చూద్దాం, ఏం చేస్తాం సినిమాలో? అన్నట్లుగా మాట్లాడారు.. అలాగే 34 ఏళ్ల తర్వాత కెమెరాను ఎదుర్కోవడం, డిజిటల్ టెక్నాలజీ అంతా ఆమెకు కొత్తగా అనిపించిందని సందీప్ అన్నారు. తాను, విజయ్ చెన్నై వెళ్లి కాంచనను కలిసినప్పటికీ, ఆమె వెంటనే అంగీకరించలేదని వంగా అన్నారు. దేవుడు పర్మిట్ చేస్తే సెట్?కి వస్తాను అని మాత్రమే ఆమె చెప్పారని, షూటింగ్?కు కేవలం ఎనిమిది రోజుల ముందు ఆమె వస్తారని ఖరారైందని తెలిపారు. ఆమె నాతో మాట్లాడుతూ.. సందీప్, 34 ఏళ్లుగా నాకు ఎవరూ ఎలా నడవాలి, ఎక్కడ కూర్చోవాలి, ఏం ధరించాలో చెప్పలేదు. నువ్వు అది చేస్తున్నావు అని అన్నారు. ఒక ప్రివిలేజ్?గా భావిస్తున్నానని వంగా చెప్పుకొచ్చారు.

# అతను నాకు గురువు.ఎలా ప్రపోజ్ చేస్తా?




ఢీ షో ద్వారా పాపులర్ అయిన వారిలో అక్సా ఖాన్ ఒకరు. తన డాన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార. డాన్స్ తో పాటు పలు టీవీ షోలో పాల్గొంది, అలాగే సినిమాల్లోనూ చేస్తూ ఆకట్టుకుంది అక్సా ఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై వస్తున్న పలు రూమర్స్?పై క్లారిటీ ఇచ్చింది అక్సా ఖాన్. బిగ్ బాస్ షో గురించి ప్రస్తావించగా.. ప్రతి సంవత్సరం బిగ్ బాస్ టీమ్ తనను అప్రోచ్ అవుతుందని అక్సా ఖాన్ తెలిపింది. అయితే, ప్రస్తుతం తన చేతిలో ఉన్న సినిమా ప్రాజెక్టుల కారణంగా షోలో పాల్గొనలేకపోతున్నానని ఆమె తెలిపింది. బిగ్ బాస్ ఒక మంచి ప్లాట్?ఫామ్ అయినప్పటికీ, తాను సున్నితమైన వ్యక్తిత్వం కలిగిన దానిని కాబట్టి షోకు సెట్ అవ్వనని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. అయినప్పటికీ, భవిష్యత్తులో ఛాన్స్ వస్తే ప్రయత్నించాలని ఉందని ఆమె చెప్పుకొచ్చింది.బిగ్ బాస్ అప్డేట్స్ వచ్చే వీడియోలలో తన పేరు తరచుగా వినిపిస్తుంటుందని, తన అభిమానులు కూడా బిగ్ బాస్?కు వెళ్లమని కోరుతుంటారని ఆమె తెలిపారు. ఢీ షోలో తాను రెమ్యూనరేషన్ తీసుకోలేదని, కేవలం ఫేమ్ కోసం మాత్రమే కష్టపడ్డానని స్పష్టం చేసింది అక్సా ఖాన్. మాస్టర్లకు మాత్రమే పారితోషికం లభించేదని, దుస్తులు, ఆహారం వంటి ఖర్చులన్నీ మాస్టర్లకే ఇచ్చేవారని అక్సా ఖాన్ తెలిపింది. ఢీ షో ద్వారానే తనకు మంచి గుర్తింపు, స్టార్?డమ్ లభించాయని, అందుకే తెలుగు ఇండస్ట్రీలోనే ఉండి మంచి మంచి ప్రాజెక్టులు చేయాలనుకుంటున్నానని ఆమె తెలిపింది. ఇక్కడే తన స్థానాన్ని పదిలం చేసుకుంటానని చెప్పుకొచ్చింది.ప్రమోషన్స్ కోసం ప్రస్తుతం తాను మంచి పారితోషికం తీసుకుంటున్నట్లు అక్సా ఖాన్ తెలిపింది. ఢీ నుంచి వచ్చిన ఎవరితోనూ టచ్?లో లేనని అక్సా ఖాన్ స్పష్టం చేశారు. తాను ఎక్కువగా స్నేహపూర్వకంగా ఉండనని, తనకంటూ ఒక ప్రత్యేకమైన జోనర్ అలవాటు అని తెలిపింది. ఒక పెద్ద సర్కిల్ లేకపోతే కెరీర్ నెమ్మదిస్తుందని తాను నమ్మడం లేదని, తాను వర్క్ హాలిక్ లాంటి వ్యక్తి అని, ఇతర విషయాలపై పెద్దగా ఆసక్తి ఉండదని తెలిపింది. తన వివాహం గురించి బయట ప్రచారం జరుగుతోందని, అయితే అది అవాస్తవమని, ఒకవేళ పెళ్లి జరిగితే సోషల్ మీడియా ద్వారా స్వయంగా వెల్లడిస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే, సుడిగాలి సుధీర్?కు తాను పెళ్లి ప్రపోజ్ చేశాననే రూమర్?ను ఆమె తీవ్రంగా ఖండించారు. సుధీర్ సార్ తనకు మెంటర్, గురువుతో సమానమని, ఆయన పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. తాను ఒక స్టూడెంట్?గా ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని, అలాంటి గురువుకు ఎలా ప్రపోజ్ చేస్తానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూమర్స్ వల్ల తాను చాలా బాధపడ్డానని, ఇదంతా ఎవరు తెలియదని అన్నారు. రిలేషన్?షిప్ రూమర్స్ గురించి మాట్లాడగా, తాను ఇంకా సింగిల్?నని అక్సా ఖాన్ తెలిపింది.

# సినిమా సూపర్ డూపర్ హిట్ డిస్ట్రిబ్యూటర్స్ బయ్యర్స్ కూడా ఫుల్ హ్యాపీ



మాస్ మహారాజా రవితేజ సంక్రాంతి బ్లాక్ బస్టర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎసచవతీతీచల్?వి సినిమాస్ బ్యానర్?పై నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్?టైనర్ లో డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించారు. జనవరి 13న గ్రాండ్?గా విడుదలైన ఈ సినిమా సంక్రాంతి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.భర్త మహాశయులకు విజ్ఞప్తి బ్రేక్ ఈవెన్ అవ్వడం చాలా హ్యాపీ గా ఉందని.. ఆంధ్ర మొత్తం ఆల్మోస్ట్ అయింది. ఇది లాంగ్ వీకెండ్. సోమవారం కూడా హాలిడే. నైజం తో పాటు మిగతా ఏరియాలో కూడా అయిపోతాయని అన్నారు. ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ బయ్యర్స్ కూడా చాలా హ్యాపీగా వుండటం మాకు ఎంతో ఆనందం ఇచ్చిందని అన్నారు. మేము పండగకి రావాలనే ఈ సినిమాని మొదలుపెట్టాం. 65 రోజుల్లో పూర్తి పండగకి ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ లాగా ఈ సినిమాని తీసుకురావాలని ఉద్దేశంతోనే ప్రారంభించాం. సినిమాని అడుయన్స్ అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇలాంటి సినిమాలు మరిన్ని చేయాలనే భావిస్తున్నాంఈ సినిమా కోసం దర్శకుడు తిరుమల కిషోర్ ప్రమోషన్స్ లో కూడా చాలా ఇన్వాల్వ్ అయ్యారు. మా డైరెక్టర్, హీరో హీరోయిన్స్ ప్రమోషన్స్ కి చాలా సపోర్ట్ చేశారు. రేపటి నుంచి ప్రమోషన్స్ టూర్స్ కూడా ఉంటాయి.

# నేను మనుషుల ప్రాణాల కోసం పోరాడుతున్నా



ప్రముఖ నటి రేణు దేశాయ్.. ఇటీవలే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన రేణు దేశాయ్.. ఆతర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చారు. ఇక రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమా పెద్దగా విజయం సాధించలేదు. అలాగే ఇటీవల బ్యాడ్ గార్ల్స్ అనే సినిమాలో నటించారు. సినిమాలతో పాటు రేణు దేశాయ్ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ముఖ్యంగా సమాజంలో జరిగే విషయాల పైన మూగా జీవాల సంరక్షణ పై ఆమె తన అభిప్రాయాలను సూచనలను సోషల్ మీడియా వేదికగా రూమర్స్ చెక్కర్లు కొడుతున్నాయి.రేణు దేశాయ్ రాజకీయాల్లోకి చేరుతున్నారని వార్తలు పుట్టుకొచ్చాయి. రాజకీయ పార్టీలో ఆమె చేరనున్నారని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే రీసెంట్ గా రేణు దేశాయ్ మీడియా వ్యక్తి పై సీరియస్ అవ్వడం కూడా పెద్ద చర్చకు దారితీసింది. దాంతో ఆమె పై కొందరు నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. తన పై వస్తున్న రూమర్స్ అలాగే ట్రోల్స్ పై రేణు దేశాయ్ స్పందించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794